ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 31 మే, 2024 | పేజీలు : 05


## క్రీడాకారులకు అండగా ఉంటా..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్.




**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురి కి చెందిన హిందూ సేన ఆధ్వర్యంలో కొద్ది రోజుల నుండి నిర్వహిస్తున్న ధర్మపురి ప్రీమియర్ లీగ్స్ క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్ లో భార్గవ్ 11జట్టు విజయం సాధించగా, రంజిత్ 11 జట్టు రన్నర్‌గా నిలిచింది. ఇరుజట్ల క్రీడాకారులకు లక్ష్మ ణ్ కుమార్ చేతుల మీదుగా ప్రైజ్ మనీతో పాటు కప్స్, షీల్డులు పంపిణీ చేశారు. గెలుపొందిన జట్టుకు రూ.లు 8వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.లు 6వేలు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మ ణ్ కుమార్ క్రీడాకారులను అభినందిస్తూ, ప్రతిభగల క్రీడాకారులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లేందుకు తన వంతుగా ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇట్టి టోర్నమెంట్‌కు సహకారం అందించిన జక్కు రవీందర్, వేముల రాజేష్, విద్యా భారతి స్కూల్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మ ణ్, టోర్నీ నిర్వాహకులు కలకోట లక్ష్మ ణ్, అప్పం తిరుపతి, బాకి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బడి బాట,అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి,ఏకరూప దుస్తుల తయారీ వంటి అంశాల పై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మూడు విడతల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,ఏకరూప దుస్తులు,డిజిటల్ విద్య,ఉపకార వేతనాలు,ఇతర ప్రోత్సాహకాల గురించి తెలియజేసి వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునప్రారంభమయ్యే జూన్ 12వ తేదీని స్వాగత దినోత్సవం,అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం గా ఘనంగా జరపాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు,పాఠ్య,నోటు పుస్తకాలు పంపిణీ చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,డీఈవో రవీందర్ రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి ,జెడ్పి సీఈవో గోవింద్,జిల్లా పంచాయతీ




రాజ్ అధికారి శ్రీనివాస్, ఎంఈవోలు, ఎంఎంవోలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్,మండల ప్రత్యేక అధికారులు,ఇతర అధికారు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు,వరదల వలన ఎదురయ్యే సమస్యలు,తీసుకోవలసిన చర్యలపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో భారీ వర్షాలు,వరదల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా డ్రైనేజీలలో చెత్త, వంటి పూడికలు తీసివేయాలని సూచించారు.నాళాలపై ఆక్రమణలను తొలగించాలని,బాద్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నది పరివాహక లో తట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్‌లు,జిల్లా ఎస్పీ జానకి షర్మిల,డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్, ముధోల్ ఆర్డీవోలు రత్న కళ్యాణి,కోమల్ రెడ్డిలు,మున్సిపల్ కమిషనర్ రాజు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,వైద్య శాఖ అధికారి ధన రాజ్,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు

ఎరువులు,విత్తనాల కృత్తిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతులకు సకాలంలో విత్తనాలు,ఎరువుల పంపిణీ పై జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆయన వ్యవసాయ శాఖ అధికారులు,డీలర్లుతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నకిలీ విత్తనాలు అమ్మినా,ఎరువులు,విత్తనాలు కొరత సృష్టించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి దుకాణంలో డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు,అమ్మకాల వివరాలు విధిగా ప్రదర్శించాలన్నారు. స్టాక్ బోర్డ్‌లో సూచించిన వివరాలకు అనుగుణంగా దుకాణంలో స్టాకులను తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విత్తన డీలర్లు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా ఉంచాలని,అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు .ప్రభుత్వ నిబంధనలను పాటించని డీలర్లపై తక్షణ చర్యులు తీసుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నకిలీ విత్తనాల సరఫరా పై నిఘా ఉంచామని,బాద్యులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లా కు వచ్చే నకిలీ విత్తనాల సరఫరాను నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో అదనసపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,రీజినల్ మేనేజర్ అతుల్ జైన్,జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్,వ్యవసాయ,పోలీసు శాఖల అధికారులు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతగా అభివృద్ధి పనులు

సమయం లేదు.. సత్వరమే పూర్తి చేయాలి

అధికారులకు కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :**ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పదికాలాల పాటు మన్నికగా ఉండేలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. నాణ్యతగా పనులు నిర్వహించాలని పేర్కొన్నా రు. గురువారం కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అల్గునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాకతీయ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్బంగా ఎంత వ్యయంతో పనులు చేపట్టారు? ఏమేమి పనులు పూర్తి చేశారు? ఇంకా ఏమి పనులు మిగిలి ఉన్నాయి? ఎప్పుడు పూర్తి చేస్తారు? అని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విధ్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. దీంతో పాటు పనులు నాణ్యవంతంగా ఉండేలా చూసుకోవాలని, సరిగా పనులు చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలల్లో పాత ఫర్నిచర్, పాత పుస్తకాల లిస్టు తయారు చేయాలని డీఈవోను ఆదేశించారు. వాటిని స్థానికంగానే విక్రయించాలని, వచ్చే డబ్బులతో విధ్యార్థులకు మంచి పోషకాహారంతో భోజనం అందించాలని సూచించారు. పనికి వచ్చే ఫర్నిచర్‌ను మాత్రం మరమ్మత్తు చేయించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులన్నీ జూన్ 4వ తేదీలోగా పూర్తి కావాలని, అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఎంబి రికార్డులు సైతం ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడ జాప్యం జరగవద్దని, సత్వరమే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీసర్లు నిత్యం పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్లు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులన్నింటినీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డీఈవో జనార్ధన్‌రావు, స్పెషల్ ఆఫీసర్ , జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య, ఈడబ్ల్యూ ఐడిసి డీఈ నాగేశ్వర చారి, కాకతీయ కాలనీ, పాఠశాల హెచ్‌ఎం షహనాజ్ ఫాతిమా తదితరులున్నారు.



## బడీడు పిల్లలు పాఠశాలకు వచ్చేలా చూడాలి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** అర్హత గల బడీడు పిల్లలు పాఠశాలకు వచ్చేలా చూడాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల, జిల్లా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, సెర్ఫ్, మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు త్రివేణితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నెల 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. బడిబాటను కేవలం ఒక కార్యక్రమంలా భావించవద్దని తెలిపారు. ప్రతి పిల్లోడిని స్కూల్లో చేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. బడి బయటి పిల్లలను బడిలోకి తీసుకురావడమే కాకుండా విద్యార్థుల సంఖ్య పెంచడమే బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్ని ప్రైవేటు పాఠశాలలకి ధీటుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు, టాయిలెట్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పదవ తరగతి తరువాత ఇంటర్, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలనుకునే వారికి ప్రభుత్వం ఎన్నో వెసులుబాట్లను కల్పిస్తుందన్నారు. బడికి పిల్లలు భయంతో కాకుండా ఉత్సాహంగా వచ్చేలా చూడాలన్నారు. జూన్ 12న ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాలలను పండుగ వాతావరణంలో ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, సెర్ఫ్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గనులలో వర్షాకాలంలో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి ఉపరితల గనులలో రాబోయేవర్షాకాలం లోనీరు నిలువకుండా తగిన చర్యలను చేపట్టాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) డి.సత్యనారాయణ రావు అన్నారు.గురువారం ఆయన రామగుండం 3 ఏరియాలోని ఓ సి పి 1, ఓసిపి 2 ఉపరితల గనులను సందర్శించారు. ముందుగా ఓసిపి1 కార్యాలయం నందు ఆర్.జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరు,పరికరాలు,పంపులు మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. తరువాత ఓసిపి2 ఉపరితల గని వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఉపరితల గనులలో నీరు నిలవకుండా తగిన చర్యలను ఇప్పటినుండే చేపట్టాలని, అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకొని నీరు నిలువకుండా ఉండడానికి కావలసిన పంపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, ఎస్ ఓ టు జి ఎం జి. రఘుపతి, డీజీఎం( ఇ&ఎం) కార్పొరేట్ కె.వి.రావు, డీజీఎం ఐ ఈ డి కె. చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం. నాగరాజు, పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి

### ఎస్పి అఖిల్ మహాజన్



**ప్రజాపక్షం/చందుర్తి :** ప్రజల సమస్యలపై పోలీసులు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులు పరిశీలించి, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, పెట్రోలింగ్ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. 100 డయల్ పై వెంటనే స్పందించాలని సూచించారు. బ్లూ కోర్ట్ నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండలంలో దొంగతనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిఎంను ఢీకొన్న లారీ

### డీసీఎం డ్రైవర్ మృతి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వే ములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి ప్రమాదకర మూలమలుపు వద్ద లారీ డీసీఎంను ఢీకొంది. దీంతో డీసీఎంలో ఉన్న డ్రైవర్ అందులోనే ఇరుక్కుపోగా స్థానికులు డ్రైవర్ను అతి కష్టం మీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ వెళ్తున్న లారీ మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేసే సమయంలో ఈ ప్రమాదం జరిగిందనీ స్థానికుల సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అందుబాటులో ఉండని రెవెన్యూ అధికారులు

### నెలలు గడుస్తున్న పెండింగ్‌లోనే దరఖాస్తులు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కానీ, సిబ్బంది కానీ తమ తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని కార్యాలయానికి వచ్చే పోయే ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయం లోనే పరిస్థితి ఇలా ఉంటే మండలాల్లో ఎలా ఉందో ఊహించుకోనవసరం లేదని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా సమయ పాలన పాటించలడం లేదని, సరైన సమయంలో తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు అనేకం వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో పనులు చక్కపెట్టడం అంటే అంత సులువు కాదని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని చూస్తే తెలుస్తుంది. కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, నెలలు గడిచిన పూర్తి కానీ పనుల వివరాలు అడిగితే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. సదరు కార్యాలయంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం మండలానికి చెందిన గుబిడే సుమన్ భాయ్ అనే మహిళ ఫిబ్రవరి నెలలో దరఖాస్తు చేసుకుంది. ఆన్ లైన్ దరఖాస్తులో ముప్పై రోజుల గడువులో సర్టిఫికెట్ పొందేందుకు వీలు ఉంటుందని పొందుపర్చి ఉంది. కానీ అధికారుల అలసత్వంతో మూడు నెలలు గడుస్తున్న దరఖాస్తురాలుకి సర్టిఫికెట్ మాత్రం అందడం లేదు. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ సర్టిఫికెట్ కోసం గత కొన్ని నెలలుగా కలెక్టర్ కార్యాలయానికి వెళితే తాహసిల్దార్ కార్యాలయం వెళ్ళండి అని, తహసిల్దార్ కార్యాలయానికి వెళితే కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళండి అంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని తన బాధను వ్యక్తం చేసింది. అధికారుల నిర్లక్ష్యపు సమాధానంపై ఎవరికి తెలిపిన స్పందించడం లేదని, ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు, జిల్లా అధికారులు స్పందించి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనల పై ఆయన జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,క్లినికల్ ఎసాబ్లిష్మెంట్ యాక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని సూచించారు.తగిన అర్హతలు లేకుండా వైద్యం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు పలు సూచనలు చేసారు.అనంతరం వైద్య శాఖ తీసుకుంటున్న చర్యలు,వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.ధనరాజు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్,ప్రెసిడెంట్ డా.మురళీధర్,డిపూటీ వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.రాజేందర్,విస్తరణ,మీడియా అధికారి బారె రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### ఐటిడిఏ పిఒ ఖుష్బూ గుప్తా



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఒ ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఓపి వివరాలు, మందుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ మహిళలకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు, రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఔషధ గిడ్డంగిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎలాంటి చెత్త పేరుకుపోకుండా చూడాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తుండాలని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఫార్మాసిస్టు, ఎఎన్ఎంలు ఎలాంటి అనుమతులు లేకుండా మూడు రోజులకు విధులకు హాజరు కాకపోవడం, అటెండెన్స్ రిజిస్టర్, సెలవు రికార్డు సరిగా నిర్వహించనందుకు పిహెచ్‌సి వైద్యాధికారికి షోకాజ్ నోటీస్ ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఊర చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు

### అధికారుల రాకతో అక్రమార్కులు పరారు

**ప్రజా పక్షం/ముత్తారం :** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలోని ఊర చెరువు నుంచి గత కొన్ని రోజులుగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు ఇరిగేషన్ ఏఈ అక్కడకి తన సిబ్బందితో కలిసి చేరుకున్నారు. ముందుగానే అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న అక్రమార్కులు జెసిబి, ట్రాక్టర్లతో అక్కడి నుంచి పరారయ్యారు.ఆక్రమణకు గురవుతున్న అటవీ భూమి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపణ ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామం శివారులోని అటవీ భూమి ఆక్రమణకు గురవుతుందని గ్రామస్తులు ఆరోపించారు. కొందరు అక్రమార్కులు అటవీ భూమిని బ్లేడ్ ట్రాక్టర్లతో చద ను చేసి ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై సంబంధిత శాఖ అ ధికారులకు సమాచారం ఇచ్చిన పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యం వహించడంలో అంతర్యం ఏమిటని ప్రజలు పశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆక్రమణకు గురవుతున్న అటవీ భూమిని అక్ర మార్కుల నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరారు.

# బాసర పుణ్యక్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/బాసర్ :** బాసర ప్రసిద్ధ సరస్వతి అమ్మవారి దేవస్థానంలో గురువారం రోజున భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది,తెల్లవారుజామున నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని దర్శనం కోసం గంటల తరబడి క్యూలో ఉన్నారు.కుటుంబ సమేతంగా పిల్లా పాపలతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ఆవరణ అంతా భక్తులతో కిటకిటలాడింది.ముందుగా గోదావరి నదిలో పవిత్ర స్నానాలన ఆచరించిన భక్తులు అత్యంత సాంప్రదాయ పద్ధతులతో దుస్తులు వేసుకొని ఆలయానికి చేరుకున్నారు.ఈ విద్యా సంవత్సరం నుండే పాఠశాలలలో ప్రవేశాలు తీసుకొనున్నా చిన్న పిల్లలను,పలకాలు,బలపాలతో తీసుకొని వచ్చి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయ పద్ధతులలో అక్షరాభ్యాసాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాన్న సరస్వతి దేవికి నైవేద్యాలను సమర్పించుకొని అర్చకుల ఆశీర్వచనాలను తీసుకోవడంతో పాటు తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఎండలు తీవ్రంగా ఉన్నందున భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.స్వచ్ఛంద సంస్థల వారు భక్తుల రద్దీని గమనించి తమదైన రీతిలో సేవా కార్యక్రమాలను చేపట్టారు.స్థానిక పోలీసులు అమ్మవారి ఆలయం ఉన్న పరిసరాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసి అనుక్షణం పర్యవేక్షణ చేపట్టారు.

# నకిలీ విత్తనాలపై విస్తృతంగా అవగాహన

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో వ్యవసాయ విస్తరణ (ఎఇఒ) అధికారులు నకిలీ విత్తనాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని బోడపల్లి, అంకుసాపూర్ గ్రామాల్లో ఎఇఒ లు యువరాణి, సృజన రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, లాట్ నెంబరు, గడువు తేదీ, డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను, గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** మండలంలోని బాదన్ కుర్తి గ్రామానికి చెందిన నువ్వుల రణధీర్ అను యువకుడు భాధన్ కుర్తి గ్రామంలోని పెట్రోల్ బంక్ నందు పెట్రోల్ పోసుకొని రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా జగిత్యాల్ నుండి ఖానాపూర్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు డీ కొట్టడంతో తలకు ఇంకా శరీరం పై ఇతర చోట్ల బలమైన గాయాలు అయినవి అని వెంటనే చికిత్స కోసం నిర్మల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినరాని,రణధీర్ యొక్క అన్న నువ్వుల రణదీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై జి.లింబాద్రి తెలిపారు.

# ఉద్యోగులకు క్వాటర్స్ కేటాయింపు కోసం కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/ రామగిరి :** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు గురువారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 190 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 116 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 41 మంది ఉద్యోగులు హాజరై 36 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్.జీ 3 ఎస్.ఓ.టు.జి,ఎంజీ.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం.రామచంద్రరెడ్డి , ఐ.ఎన్.టి యు.సి. ప్రతినిధి సాయి కృష్ణ తోపాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పాఠశాల పున:ప్రారంభ సమయానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి విద్యార్థుల కోసం పాఠశాలను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో ఉన్న వసతులు వంటి అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంబించే సమయానికి ప్రతిపాదిత అభివృద్ధి పనులను అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిచేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాబోయే విద్యా సంవత్సరంలో విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లోనే టాయిలెట్లను, హ్యాండ్ వాష్ లను, పరిసరాలను నీరు నిలవకుండా పరిశుభ్రంగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించాలని, పాఠశాల సంబంధించిన గేట్ మరమ్మతులు, ఇతర పనులను చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ ఆర్.రవీందర్,జిల్లా పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, పాఠశాల హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఎంఈఓ సురేందర్, ఏపిఎం దివ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్వేత, క్లస్టర్ మెంబర్ రజిత, పాల్గొన్నారు.



### విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**రామగిరి :** స్వశక్తి మహిళా సంఘాలు ఉపాధి కల్పనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిమండలం సుందిల్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ముజమ్మిల్ ఖాన్ స్వశక్తి మహిళా సంఘాలు స్కూల్ యూనిఫాం కుట్టే సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్, మహిళలతో కలిసి ఏకరూప దుస్తులు కుట్టారు. ప్రస్తుతం సుందిళ్ళ గ్రామంలో స్వశక్తి సంఘాలకు 1728 మంది విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తుల కుట్టే ఆర్డర్ అందించామని, మొదటి జత దుస్తులు కుట్టడం పూర్తయిందని, ప్రస్తుతం రెండవ జత దుస్తుల కుట్టుడు పని జరుగుతుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం తరపున వచ్చే ప్రతి ఆర్డర్ స్వశక్తి మహిళా సంఘాలకే అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, డి.ఆర్.డి.ఓ. ఆర్ రవీందర్, పాఠశాల అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్, ఎంపీడీవో శైలజ రాణి,ఏపీఎం స్వరూప,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఒలంపిక్ సంఘం ఎన్నికల బరిలో జూడో సంఘం కార్యదర్శి మహేందర్

## ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** తెలంగాణ ఒలంపిక్ సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 25న విడుదలైంది. నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగియగా పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తెలంగాణ ఒలంపిక్ సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ పదవికి నామినేషన్ దాఖలు వేశారు. ఈ మేరకు ఆయన బుధవారం హైదరాబాదులోని ఒలంపిక్ భవన్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మాజీ జడ్జి సి ప్రవీణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో క్రీడారంగా అభివృద్ధికి తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి ఉన్నారు. కాగా మహేందర్ నామినేషన్ దాఖలు చేయడం పట్ల సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అంతటి శంకరయ్య, పెద్దపల్లి జిల్లాల జూడో సంఘం అధ్యక్షులు మాటేటి సంజీవ కుమార్, స్పోర్ట్స్ క్లబ్ భాద్యులు దూడం రమేశ్, గాజుల రాజమల్లు, పారుపెల్లి వెంకటఉమాపతి, ముస్తాఫా, దాసరి రమేశ్, పారుపెల్లి గుణపతి, బిట్ర శ్రీనివాస్, పులి రమేశ్, పాక మహేష్, భైరగోని రవీందర్ గౌడ్, ఎండీ యూనిష్ పాష, గెల్లు మధూకర్ యాదవ్, సుధాకర్, రాజ్ కుమార్, ప్రసాద్, సంపత్, సంతోష్ కుమార్, కామ శ్రీనివాస్, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# గుట్కా అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కలెక్టర్‌కు లేఖ

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** రాష్ట్రంలో యువత నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించబడిన గుట్కా విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా నిలువరింపచేయబడే విధంగా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈమేరకు జీవన్ రెడ్డి గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు లేఖ రాశారు. దేశ భవిష్యత్, భావి నిర్మాతలైన యువత రాష్ట్రంలో నిర్వీర్యానికి కారణమవుతున్న మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలను, గుట్కా వినియోగాన్ని కూడా ప్రభుత్వం నిషేధించుట హర్షించదగ్గ విషయమాని పేర్కొన్నారు. గంజాయి,డ్రగ్స్ తోపాటు, ప్రస్తుతం నిషేధించబడిన గుట్కా కూడా అందుబాటులో లేకుండ విక్రయాలను అరికట్టడం తోపాటు అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపే విధంగా సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ అలర్ట్ చేయటంతోపాటు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలకు సంబంధించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారానికి ప్రాధాన్యత కల్పింపబడే ఆవశ్యకతను పెంపొందించాలని జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కోరారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత

## జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్, ప్రత్యేక చొరవతో తారక రామ హాస్పిటల్, లక్ష్మీ నరసింహ హాస్పిటల్స్ సిరిసిల్ల అధ్వర్యంలో గురువారం రోజున సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై పోలీస్ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్న జిల్లా ఎస్పీ ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి సిబిపి, ఆర్‌బిఎస్, ఆర్ఎఫ్‌టి, ఎల్ఎఫ్‌టి తదితర పరీక్షలు నిపుణులైన వైద్యులతో నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. జిల్లా ఎస్ పి మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత అని పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతిరోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని,సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు లు,యోగ, క్రీడల నిరహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర చారి, మురళీ కృష్ణ , డాక్టర్ లు, మహేష్ యురాలజీ, నరేష్ కుమార్, ఎంఎస్ జనరల్ సర్జన్, రీనా శర్మిలి ఎండి.జనరల్ పిజిషియన్, కె.సూర్య, పోలీస్ సిబ్బంది,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



**ప్రజాపక్షం/చందుర్తి :** గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించి, భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో గత నెల రోజులుగా జరుగుతున్న మల్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్1 ముగింపు కార్యక్రమానికి గురువారం హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రికెట్ పోటీల్లో 45 జట్లు పాల్గొనగా మొదటి బహుమతి కోనరావుపేట జట్టుకి ట్రోఫీ, 20వేల రూపాయలు, రెండవ బహుమతి మల్యాల జట్టుకి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు ప్రోత్సాహక బహుమతులు అందించిన టోర్నీ నిర్వాహకులు ఈర్లపల్లి రాజును, గట్టు లక్ష్మీనారాయణ లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వైస్ ఎంపీపీ అబ్రహం, ఎంపీటీసీ రమేష్ రావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్, శ్రీనివాస్, కమలాకర్, రవి, కౌన్సిలర్ సిరిగిరి రామచంద్రంలు ఉన్నారు.

# మూఢనమ్మకాలు పేరుతో ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిలాల్లో మూఢనమ్మకాలు, మంత్రాలు, చేతబడులకి సంబంధించిన పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మూఢనమ్మకాలు, మంత్రాల పేరుతో ప్రజలను మోసం చేసే ఇండ్లు, స్థలలపై ఏకకాలంలో పోలీసులు దాడులు నిర్వహించి 11 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా 09 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్పి మాట్లాడారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగంలో అడుగిడుతున్న పరిస్థితుల్లో ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవలే తప్ప మూఢనమ్మకాలు, చేతబడి, మంత్రాలు, నమ్మి ఇబ్బందుల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా ఇలాంటివి నమ్మడం వల్ల ఆ కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు. ప్రతి వ్యక్తి చదువుకొని విజ్ఞానాన్ని పెపొందిన్చుకోవాలని సూచించారు. సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఈ రోజుల్లో నిరక్షరాస్యుల తోపాటు కొంతమంది చదువుకున్న వారు కూడా ఈ మూఢనమ్మకాలకు లోనై ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో జిల్లా పోలీస్ శాఖ తరుపున, జన విజ్ఞాన వేదిక వంటి సంస్థలు ద్వారా ఇలాంటి వాటికి వ్యతిరేకంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేయడం జరుగుతుందన్నారు. చేతబడి, మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో ఎవరినైనా ఇబ్బందులకు గురిచేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని. ఎస్ పి సూచించారు.

# నల్లపోచమ్మకు బోనాలు



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం నుండి ఉపవాసం ఉండి బోనం నెత్తిన పెట్టుకుని దప్పు చప్పుళ్లమధ్య పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదిగం శేఖర్, బెజ్జంకి రమేష్, బెజ్జంకి సతీష్, మంగలిపెల్లి లచ్చం, మోదిగం రాజేందర్, మోదిగం రాజనర్సయ్య, మీసాల సురేష్, బొల్లారపు ప్రశాంత్, మీసాల లింగం తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా, శాఖ అధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సీటీజేన్స్ పిలుపు,వయోధికుల రక్షణ చట్టన అవగాహన పుస్తకాలను మెట్ పల్లి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం వయోధికుల చట్టం కింద తల్లిదండ్రులు దాఖలు చేసిన కేసులను విచారించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష, జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ, నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్మి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ను మెట్ పల్లి డివిజన్ పరిధి లో సేవలను అందిస్తున్న సీనియర్ సిటిజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్మి సౌడాల కమలాకర్, లను ఆర్డీవో అభినందించారు.

# వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

## మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్



**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల పట్టణంలో రానున్న వర్షాకాలం దృష్ట్యా సానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మ ణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా రానున్న వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడకుండా సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్క డ్రైనేజి వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, 48 వార్డులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్, ఆరుముల్ల పవన్ తదితరులు ఉన్నారు.

# కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఉదయం కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిసి సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ బిసి, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిధిగా రాజారాం యాదవ్ హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సంధర్బంగా కామారెడ్డి విజయభేరి సభలో కర్ణాకట ముఖ్యమంత్రి సిద్దరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బిసి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే దాదాపు 23 వేల పైచిలుకు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం ఉంటుందని గుర్తుచేశారు. కానీ లోక్‌సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సంధర్బంగా గుర్తు చేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందిన కాంగ్రెస్ మరోసారి బిసిలను మోసం చేసేందుకు సిద్దమయ్యిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, తర్వాత మరో మాట మాట్లాడడం రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసేందుకు విధి విధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే కులగణన నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహా మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జూన్ 8న మహా ధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడిలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు సత్యం యాదవ్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం మహిళా కన్వీనర్ పూదరి రాజేశ్వరి, పద్మశాలి సంఘం నాయకులు కట్ట ఆనందం, వొడ్నాల రాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు వరాల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు జక్కనపెల్లి శంకర్, బిసి సంఘాల నాయకులు కడారి ఐలయ్య, తుల భాస్కర్‌రావు, చల్లోజి రాజు, గుడిసెల రమేష్ , కాల్వ మల్లేశం, సందబోయిన గీతాంజలి, గాలి రవి యాదవ్, గోవర్ధన్, మేకల క్రిష్ణ తదితరులున్నారు.

# పండ్లు, మజ్జిగ అందజేత

**ప్రజాపక్షం /సుల్తానాబాద్** : సుల్తానాబాద్ పట్టణంలోని కరీంనగర్ వెళ్లే రహదారిలో నరహరి యశోద ఫంక్షన్ హాల్ పక్కన పల్ల మహేందర్ ఇంటి ఎదురుగా కాలినడకన కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు హనుమాన్ మాల ధారణ స్వాములకు అల్ప,మజ్జిగ, పండ్లు,వాటర్ బాటిల్స్, ఎనర్జీ డ్రింక్ అందించే శిబిరం సామాజిక సేవకులు తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గురువారం మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పర మల్యాల చంద్రశేఖర్ శర్మ ,పూజారి అంజు చేతుల మీదుగా పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం జరిగింది.

# ఇండియన్ ఆయిల్ బంకులో పెట్రోల్‌కు బదులు నీళ్లు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలో ని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ బదులు నీళ్లు రావడం వినియోగదారులను ఆశ్చర్యానికి గురిచేసింది. మండల కేంద్రం కు చెందిన ముత్యాల గంగా రాజం అనే వినియోగదారుడు మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో వంద రూపాయల పెట్రోల్ పోయించగా కొద్దిపాటి దూరం వెళ్ళగానే తన ద్విచక్ర వాహనం ఆగిపోవడంతో దగ్గర్లోని మెకానిక్ ను ఆశ్రయించగా మెకానిక్ పరిశీలించే క్రమంలో ట్యాంకులో పెట్రోల్ కు బదులుగా నీళ్లు రావడంతో సదరు వినియోగదారుడు అవాక్కయ్యాడు. ఈ విషయమై సదరు బంక్ యజమానికీ



చరవాణి తో ఫిర్యాదు చేయగా యజమాని ఫిర్యాదుదారునీపై కోపోద్రికుడై ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో... ఎవ్వడు ఏం చేయదంటూ దురుసుగా మాట్లాడడంతో అసహనానికి గురైన ద్విచక్ర వాహనదారుడు సదరు యజమానిపై తాసిల్దార్ వీర్ సింగ్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదారుడు మాట్లాడుతూ తనను మోసం చేయడమే కాకుండా తనపై బెదిరింపులకు పాల్పడ్డ పెట్రోల్ పంప్ యజమానిపై చట్టపరంగాచర్యలు తీసుకోవాలని వినియోదారులకు నష్టం వాటిల్లకుండా చూడాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో ఓబులాపూర్ గ్రామానికి చెందిన ఓ కారులో పెట్రోల్ పోయించగా కొంత దూరంలోనే ఆగిపోవడంతో వారు బంకులో నానా విధ్వంసం సృష్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా ఇలాంటి అక్రమాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజలకు నష్టం కలిగించే ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** వర్షాకాలం సమీపిస్తుండటంతో జీలుగ, జనము, పెసర విత్తనాలు దొరకగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో రైతులకు విత్తనాలు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జీలుగ, జనము, పెసర విత్తనాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతుబంధు నిధులను తక్షణమే విడుదల చేసి పెట్టుబడి సాయంను జూన్ మొదటి వారంలోనే ముందస్తుగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కి పరిస్థితి తలెత్తిందని ప్రభుత్వం స్పందించి విత్తనాల కోరత లేకుండా చూడాలని సరిపడా ఎరువులను అందుబాటులోకి తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి లవంగ శివ బీజేవైఎం మండల అధ్యక్షుడు నాగరాజు నాయకులు రాజారం మంగలి రాములు, శ్రీనివాస్, హనుమాన్లు రాజు జలపతి తదితరులున్నారు.

# పనిచేస్తే పైసలు రావాయే ‘అధికారులు పట్టించుకోకపాయే’

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** నిరుపేద కుటుంబాలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించి ఆదుకోవాలనే సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్తుంటే ఈజీఎస్ శాఖలో పని చేస్తున్న ఏపీవో, సిబ్బంది పనితీరుతో ఉపాధి హామీ పథకం పక్కదారి పడుతుంది. మల్లాపూర్ ఈజీఎస్ లో పనిచేస్తున్న ఏపీఓతో పాటు ఒకరిద్దరూ ఏళ్ల తరబడి ఇక్కడే పాతుకుపోయి తప్పుల మీద తప్పులు చేస్తున్న వారిపై నేటి వరకు ఉన్నత స్థాయి అధికారులు దృష్టిసారించకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. తాము నెలల తరబడి పనిచేసిన తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని, కొన్ని సందర్భాల్లో పని చేసిన దానికంటే తక్కువ డబ్బులు జమవుతున్నాయని కూలీలు ఆందోళన చెందుతున్నారు. తమ కాయ కష్టాన్ని పట్టించుకోకుండా పనిచేసే చోట తాగు నీరు నిలువ నీడ, సరైన సౌకర్యాలు లేకుండా పని చేస్తున్నామని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఎక్కడ ప్రశ్నిస్తామోనని తమను చూసి ఏపీవో పక్కదారులు పడుతున్నారని కూలీలు అంటే అధికారులకు ఇంత అలుసా అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కడుపు కట్టుకొని కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తే నెలలు గడుస్తున్న డబ్బులు రాకపోవడం కార్యాలయంలో అధికారులను అడిగితే పొంతనలేని సమాధానం చెబుతుండడంతో కూలీలు లబోదిబోమంటున్నారు. సోమవారం రోజున మండల కేంద్రంకు చెందిన ఉపాధి హామీ కూలీలు కార్యాలయానికి వచ్చి తమకు పని చేసిన పూర్తిస్థాయిలో డబ్బులు రావడం లేదని, ఇప్పటివరకు నాలుగు వారాల డబ్బులు రాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ డబ్బులు తమ ఖాతాలో జమ చేయాలని ఏపీవో సతీష్ ను నిలదీయడమే ఆయన పనితీరుకు నిలువుటద్దంగా నిలుస్తుంది. కూలీలు గట్టిగా నిలదీయడంతో సంబంధిత ఫీల్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకుని సమస్యకు పరిష్కారం చూపుతామని గడు ఇవ్వాలని కూలీలను కోరారు. చెప్పిన సమయానికి తమ సమస్యపై చొరవ చూపకపోతే కార్యాలయం ముందు ధర్నా చేపడతామని కూలీలు హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు

**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** ఎరువులు, విత్తనాల దుకాణాలలో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు హెచ్చరించారు. గురువారం పట్టణంతో పాటు మండలంలోని పలు ఎరువుల, విత్తన, పురుగు మందుల దుకాణాలని తనిఖీ చేసి దుకాణాల్లో ఎరువులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులను విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రశీదులను ఇవ్వాలని, డీలర్లు విధిగా లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని, డీలర్లు ఫర్టిలైజర్స్ స్టాక్స్ పిఒఎస్ మిషన్ గోడౌన్లో సమానంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. డీలర్లు బిల్ బుక్స్, స్టాక్ రిజిష్టర్స్ (అటాస్టెడ్) సంతకాలు చేయించుకోవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు లైసెన్స్ రద్దుచేసి పిడియాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాగజ్ నగర్ లోని పలు ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలను తనిఖీలు చేసి ట్రాన్స్ ఫోర్స్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎవరైనా నకిలీ నిత్తనాలు దిగుబడి చేసుకున్న, ఏదైనా అనుమానం ఉన్న స్టాక్ వచ్చిన వెంటనే వ్యవసాయ అధికారికి గానీ, పోలీస్ సిబ్బందికి గానీ తెలపాలని అన్నారు. ఆయన వెంట కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి జి. రామకృష్ణ ఫర్టిలైజర్ షాప్ డీలర్లు, రైతులు తదితరులు ఉన్నారు.



# గౌడ కుటుంబాలను ఆదుకుంటాం

## దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించిన విప్ లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/బుగ్గారం :** అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు కాలిపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 1200కి పైగా ఈత చెట్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న విప్ లక్ష్మణ్‌కుమార్ గురువారం దగ్ధమైన ఈతవనాన్ని పరిశీలించారు. కలెక్టర్, ఎక్సైజు సూపరింటెండెంట్‌తో నష్టపరిహారం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో ఈత చెట్లు కాలిపోవడం బాధాకరమన్నారు. దీనిపై ఆధారపడి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వేముల సుభాష్, రాజేందర్, తిరుపతి, అశోక్‌రావు, ఎన్నం కిషన్ రెడ్డి, సిగిరి అంజిత్, మహేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / ఇబ్రహీం-పట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిని పదవ తరగతి 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువులకు ఉపన్యాసాలతో తిరిగి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు గురువులు కలిసి సహపంక్తి బోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు మురళి కృష్ణ, వరప్రసాద్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, పొన్‌కంటి వెంకట్, నర్సయ్య, వెంకట రమణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల పనుల పరిశీలన



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట, నాగునూర్ గ్రామాల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ రహమాన్, డిప్యూటీ ఈఈ ఏఈ భూపతి, ఎంపిడివో లచ్చాలు, ఎంపివో శశిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత

**ప్రజాపక్షం/ రామగిరి :** గ్రామాలలో అంటరానితనాన్ని నిర్వహించడం అందరి బాధ్యత అని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు అన్నారు. గురువారం రామగిరి మండలంలోని నాగ పెల్లి గ్రామంలో సివిల్ రైస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఒకరి తక్కువ ఒకరి ఎక్కువ కులం అని తారతమ్య భేదం లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని రెండు గ్లాసుల విధానానికి స్వస్తి పలికాలని కుల మతాలను ఎవరైనా ప్రేరేపిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు, ఎస్, సంతోష్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు బూడిద సమ్మయ్య, మేకల సురేష్z రామగిరి రమేష్, సంతోష్, సూపర్వైజర్ కళావతి,ఏఎన్ఎం రాణి, సి ఆర్ పి మమత, కారోబార్ సంధ్యారాణి, ఆశ వర్కర్ తులసి, వివో ఏ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే పదవులు వస్తాయి



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గానికి ఇంచార్జీగా వ్యవహరిస్తున్న వొడితెల ప్రణవ్ నాయకత్వంలోనే నాయకులు, కార్యకర్తలు పని చేయాలని, క్రమశిక్షణతో పార్టీకోసం కష్టపడితే పదవులు అవే వస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్లు అన్నారు. గురువారం తిరుపతి, శంకర్లు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌కు నాయకత్వ సమస్యతో తల్లడిల్లి పోతున్న తరుణంలో ఎడారిలో గుక్కెడు నీళ్ల లభించిన విధంగా వొడితెల ప్రణవ్ ఆపత్కాలంలో నియోజకవర్గ పార్టీ బాధ్యతలు స్వీకరించడం ఆయనకు కత్తిమీద సాము లాంటిదేనని అన్నారు. ప్రణవ్ బాధ్యతలు స్వీకరించడానికి ముందు జరిగిన ఎన్నికలలో హుజురాబాద్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం మూడంటే మూడు వేల ఓట్లు మాత్రమే లభించడం నాడు సిగ్గుచేటుగా అనిపించిందని, ఆ ఎన్నికల్లో ఎదురైన పరాభవం బయటకు చెప్పుకోలేక చాలా మంది కార్యకర్తలు మనోవేదనను అనుభవించారని గుర్తు చేశారు. అలాంటి సమయంలో వొడితెల ప్రణవ్ నాయకత్వంలో ఇక్కడి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవంగా తీసుకువచ్చి మొన్నటి శాసన సభ ఎన్నికల్లో ప్రత్యర్థులను ముచ్చెమటలు పట్టిస్తూ రికార్డు స్థాయిలో 56 వేల ఓట్ల మెజురాయిని చేరుకున్న ఘనత ప్రణవ్ బాబుకే దక్కిందన్నారు. పాత కొత్త నాయకులందరూ జిల్లా, నియోజకవర్గ ఇంచార్జీలను గౌరవించాలని, ఎలాంటి పదవులు తెచ్చుకున్న ఇంచార్జీల ఆదేశాలతో పని చేయాలని మ్యాకల తిరుపతి, కొలిపాక శంకర్లు అన్నారు.

## ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జూన్ 2 న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కలెక్టరేట్‌లోని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రసంగం ఉంటుందని పేర్కొన్నారు.

**కలెక్టరేట్‌లో స్థల పరిశీలన**

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు కలెక్టరేట్‌లో అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జెండా ఆవిష్కరణ, వేడుకలు, అతిథుల కోసం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పర్యవేక్షించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌వో పవన్‌కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, సూపరిండెంట్ కాళీచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు 55వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల, శాసన సభ వ్యవహారాల మంత్రిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు, కర్ణాటక రాష్ట్రానికి ఇంచార్జిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండం మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి జీల రాకేష్ యాదవ్, మండల నాయకులు కడారి తిరుపతి, తోట మల్లేశం, దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య, పెద్ద మల్లారెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, వెల్మ బల రాంరెడ్డివ, కట్ల సత్తయ్య, కట్ల శ్రీనివాస్, నీరాటి రాజేందర్, పుల్కం జలపతి, వంశీధర్ రావు, బొమ్మగాని జితేందర్ గౌడ్, జెరిపోతుల బాబు, బొడ్డు రమేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండాస్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామని బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిసి సంఘం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగినసమావేశంలోవివిధబిసి,కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా రాజారాంయాదవ్‌మాట్లాడారు.

అసెంబ్లీ ఎన్ని కల సందర్భంగా కామారెడ్డి విజయభేరి సభ లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించిన బిసి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే దాదాపు 23 వేల పైచిలుకు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. లోక్‌సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్, అధికార యంత్రానికిఆదేశాలు ఇచ్చిన విషయాన్నిగుర్తు చేశారు.

# 18,663 మంది అభ్యర్థులకు పరీక్ష

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** టిజిపిఎస్సీ ఆధ్వర్యంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. చిన్న మిస్టేక్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి సమీక్షించారు. కరీంనగర్‌లో 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 34 ప్రైవేట్ విద్యాసంస్థలు, రెండు ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 18,663 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గట్టి నిఘా మధ్య పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా సాగేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పటిష్టమైన తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని, అభ్యర్థులు జూన్ 9న ఉదయం 9 గంటలకు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని తెలిపారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించారని పేర్కొన్నారు. పరీక్ష ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. టిజిపిఎస్సీ రూపొందించిన నిబంధనలను అభ్యర్థులు పాటించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఒక్కో పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది మందులతో అందుబాటులో ఉండాలని సూచించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను గట్టి భద్రత మధ్య స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచాలని పేర్కొన్నారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రాలకు తగిన ముగిసిన తర్వాత అభ్యర్థుల హాజరు, ఓఎంఆర్ షీట్ల సంఖ్యను సరిగా చూసుకోవాలని సూచించారు. ఏమైనా తేడాలు వస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అలాగే ఎక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు ఏదైనా గుర్తింపు కేంద్రాల్లో సిబ్బంది కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష రోజు కేంద్రంలో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారో లిస్టు తయారు చేయాలని, పోలీసు అధికారులకు సూచించారు. ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం ఇవ్వవద్దని, అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి వచ్చిన తర్వాత బయటకు వెళ్లరాదని, ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్లను తీసుకువెళ్లవద్దని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవో కె.మహేశ్వర్, అడిషినల్ డిసిపి జె.కుమార్, కొండగట్టు జెఎన్టీయు కళాశాల ప్రొఫెసర్ బి.సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళీచరణ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీలక్ష్మి, మాస్ మీడియా అధికారి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన 33/11కెవి పనుల పరిశీలన

**ప్రజాపక్షం /హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో గల వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్‌కు మరొక 33/11 కెవి బేతికల్ సబ్ స్టేషన్ నుండి 67లక్షలతో నూతన లైన్ పనులు జరుగుతున్నవి. ఇట్టి పనులను గురువారం సూపరింటెండెంట్ ఇంజనీర్ వడ్డకొండ గంగాధర్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ నూతన లైన్ ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా ప్రత్యామ్నాయంగా నూతన లైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నూతన లైన్ ఏర్పాటు వలన వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ డివిజనల్ ఇంజనీర్ ఎస్. లక్ష్మారెడ్డి, ఏడిఈ పి. శ్రీనివాస్, రూరల్ ఏడి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 18 ఏళ్ల వారికి కూడా వాక్సినేషన్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు గతంలో 05 సంవత్సరాల పిల్లలకు మాత్రమే వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని, ఇకపై 18 సంవత్సరాలు పైబడిన వారికి సైతం వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్. సుజాత తెలిపారు. గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, హెల్త్ ఎడ్యుకేటర్లకు క్షయ నియంత్రణ వ్యాక్సిన్‌పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో సుజాత మాట్లాడుతూ దేశంలో, తెలంగాణలో క్షయ వ్యాధి అరికట్టాల్సిన ఆవశ్యకత ఉందని, అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాల పైబడిన వారికి , బరువు తక్కువ ఉన్నవారు. మధుమేహ వ్యాధి గ్రస్తులు, టి.బి వ్యాధి సోకిన వారితో నివసించే కుటుంబ సభ్యులు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమానికి డా.కెవి రవీందర్ రెడ్డి, జిల్లా టి.బి నిర్వహించారు. డా.అతుల్ నిగమే, డా.విష్ణు, డా.ఆదిత్య డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్లు శిక్షకులు నిర్వహించారు. డా.సజీదా అతహరి, డిఐఓ డా.చందు, డిప్యూటీ డి.యంహెచ్‌వో డా.సనా జవేరియా, తదితరులున్నారు.

## రేవంత్‌ది ప్రజావ్యతిరేక పాలన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్నారని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ అన్నారు. గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో మొదటిసారిగా కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎంతగానో మేలు చేసిందని భావించిన తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన మొండి చేయి చూపిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలల గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో రూపొందించిన ఏ ఒక్క అంశం కార్యచరణదాల్చలేదని వారు గుర్తు చేశారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరేదీ కార్యచరణదాల్చలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం రోడ్డు రవాణాకు, వాహనాలకు సంబంధించిన టీఎస్ నుంచి టిజి మార్చడం తప్ప వారు చేసిందేమీ లేదన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ అధికార ముద్ర ఏర్పాటు చేసిన పది సంవత్సరాలు అయినప్పటికీ దానిపై ఎవరూ అభ్యంతరం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే రాజముద్రలో మార్పులు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికొదిలేసి కాలయాపన చేయడానికి యత్నిస్తోంది. తుగ్లక్ పాలన మైమరిపిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని గుర్తు చేశారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని తెలిపారు.

# సమస్యలు పరిష్కారం కోసం 'ఆశా' వినతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఆశా కార్యకర్తలకు ఎగ్జామ్ పెట్టి సర్టిఫికెట్లు ఇస్తామనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని , ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిప్యూటీ రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాతలకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఏజెన్సీ ప్రాంతాల్లో 33 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతాల్లో 19 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలోని ప్రతి పనులు, వైద్యం, సర్వేలు చేయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. కరోనాకాలంలో చేసిన సేవలను గుర్తించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెల్త్ గ్లోబల్ లీడర్స్‌గా గుర్తింపునిచ్చిందన్నారు. ఇక్కడి ప్రభుత్వాలు మాత్రం వీరిని గుర్తించడంలేదని వాపోయారు. మాతా శిశు సంక్షేమమే కాకుండా బిపి, షుగర్, థైరాయిడ్, లెప్రసీ, అంటువ్యాధులు అనేక క్లిష్టతరమైన ఆరోగ్య సమస్యలపై నిరంతరం పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కరోనా కాలంలో విపరీతమైన సేవలు అందించారని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రిపోర్టులను ఎప్పటికప్పుడు నిరంతరం రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తున్నారని, వీరికి కొత్తగా ఎగ్జామ్ పెట్టి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఆ సర్టిఫికెట్ల ద్వారా భవిష్యత్తులో ఏఎన్ఎం ప్రమోషన్ పొందే అవకాశమూ లేకపోగా ఎందుకని ప్రశ్నించారు. ఈ ఎగ్జామ్ విధానాన్ని రద్దు చేసి కనీసవేతనం వెంటనే రూ. 18 వేలు నిర్ణయించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.50 లక్షలు కల్పించాలని, చనిపోతే మట్టి ఖర్చులు రూ.50 వేలు, గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రాథమిక మెడికల్ ఆఫీసర్ కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. తెలంగాణఆశా వర్కర్ సీనియర్ జిల్లా అధ్యక్షులు రంగవేణి శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్లెళ్ల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులుకొంకట వెంకటలక్ష్మి, నాయకులు మహేశ్వరి, శోభ, కమల, రాజేశ్వరి తదితరులున్నారు.